వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 110
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
జనవరి 20, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



## నిరంతర శ్రమకు ప్రతీక..
# రేగూరి విజయపాల్ రెడ్డి

- పరకాల పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర
- రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం..
- బీఆర్ఎస్ కు పూర్వ వైభవమే ఆయన లక్ష్యం
- నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం
- ఈ నెల 26న పదవీ విరమణ సందర్భంగా ప్రత్యేక కథనం..

7లో..

## రహదారులను విస్తరించండి



**- మంత్రి సురేఖకు వినతి**

వరంగల్ నగరపాలక సంస్థ పరిధిలోని శివనగర్ లో నూతనంగా వేస్తున్న రహదారులను విస్తరించాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ కోరారు. సోమవారం హైదరాబాద్ లోని మంత్రి కొండా సురేఖ నివాసంలో ఆమెను కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. – వరంగల్ వాయిస్, కాశిబుగ్గ



2లో..

## వాణిజ్య బ్యాంకులకు
# దీటుగా డీసీసీబీ సేవలు

- రూ.2 వేల కోట్ల టర్నోవర్ దాటిన డీసీసీబీ
- మహాజన సభలో టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు



8లో..

## లక్ష డప్పులు.. వేల గొంతులు..
# ఓరుగల్లులో సన్నాహక ర్యాలీ

- పాల్గొన్న మంద కృష్ణ మాదిగ
- వేయి స్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన మాదిగలు




# చర్చ రచ్చ



- స్థానిక ఎన్నికలపై గ్రామాల్లో టెన్షన్
- రిజర్వేషన్ల గురించి ఆరా తీస్తున్న ఆశావాహులు
- పోటీకి సై అంటున్న యువకులు
- జీరో బడ్జెట్ పాలిటిక్స్ రావాలంటున్న విద్యావేత్తలు
- పెట్టుబడే ముఖ్యమంటున్న మాజీ ప్రతినిధులు
- అంగబలం, అర్థబలం వారి వైపు చూస్తున్న ప్రధాన పార్టీలు

వివరాలు2లో..

స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామాల్లో మళ్లీ రాజకీయ చర్చ మొదలైంది. కాంగ్రెస్ పీఏసీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ఎన్నికలు ఉంటాయంటూ చేసిన కామెంట్ తో రచ్చరచ్చ అవుతోంది. ఎక్కడైనా ఓ నలుగురు కలిశారంటే చాలు వారు లోకల్ ఫైట్ గురించే మాట్లాడుకుంటున్నారు. వాస్తవానికి సంక్రాంతి పండుగ నాటికే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి మొదట జీపీ, ఆ తర్వాత మండల ఎన్నికలు నిర్వహిస్తారనే ఊహాగానాలు గతంలోనే వచ్చినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికే స్థానిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాటు పూర్తి చేసి ప్రభుత్వ అనుమతి కోసం ఎదురుచూస్తోంది. అయితే మార్చిలో టెన్త్ , ఇంటర్ పరీక్షలు ఉన్నందున అంతకు ముందే స్థానిక ఎన్నికలు పూర్తి చేస్తారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఫిబ్రవరిలోనే మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉన్నందున పనిలో పనిగా స్థానిక ఎన్నికలకు కూడా అదే ముహూర్తం పెడతారంటూ రాజకీయ విశ్లేషకులు చెప్పకొస్తున్నారు. స్థానిక సమరంలో పాల్గొనేందుకు యువత ఆసక్తి చూపుతుండగా అంగబలం, అర్థబలం ఉన్నవారినే బరిలో నిలిపేలా రాజకీయ పార్టీ పెద్దలు పావులు కదుపుతున్నారు. - వరంగల్ వాయిస్, తొర్రూరు

# చర్చ..రచ్చ





- స్థానిక ఎన్నికలపై గ్రామాల్లో టెన్షన్
- రిజర్వేషన్ల గురించి ఆరా తీస్తున్న ఆశావాహులు
- పోటీకి సై అంటున్న యువకులు
- జీరో బడ్జెట్ పాలిటిక్స్ రావాలంటున్న విద్యావేత్తలు
- పెట్టుబడే ముఖ్యమంటున్న మాజీ ప్రతినిధులు
- అంగబలం, అర్థబలం వారి వైపు చూస్తున్న ప్రధాన పార్టీలు

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల నిర్వహణపై అప్పుడప్పుడు లీకులు ఇవ్వడం పరిపాటిగా మారింది. దీంతో గ్రామాల్లో లోకల్ ఫైట్ పై జోరుగా చర్చ నడుస్తోంది. అయితే స్థానిక ఎన్నికల బరిలో నిలవాలనుకునేవారు ప్రజలతో మమేకమయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. పరామర్శలు, ఆర్థిక సాయం చేయడం, ఫంక్షన్లకు హాజరవుతూ ఓటర్లకు, స్థానికులకు దగ్గరవడానికి యత్నిస్తున్నారు. రిజర్వేషన్లపై మండల, గ్రామ అధికారులతో ఆరా తీస్తున్నారు. ఎక్కడ చూసినా లోకల్ ఫైట్ గురించే మాట్లాడుకోవడం పరిపాటిగా మారింది. వచ్చే నెల ఫిబ్రవారిలోనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని ఇప్పటికే 'హింట్' లిచ్చారు. అయితే అంగబలం, అర్థబలం ఉన్న వారి వైపు ప్రధాన పార్టీలు చూస్తుండగా యువత, విద్యాధికులు మాత్రం జీరో బడ్జెట్ పాలిటిక్స్ రావాలంటున్నారు.

### నాకే టికెట్..

రాజకీయ పార్టీ గుర్తులు లేకుండానే స్థానిక ఎన్నికలను ఎలక్షన్ కమిషన్ నిర్వహిస్తోంది. దీంతో స్థానికంగా ప్రజల్లో పలుకుబడి ఉన్న వారికే ఎన్నికల్లో విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ మేరకు అన్ని పార్టీలు పార్టీ నాయకులు, కార్యకర్తలనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు. ఇప్పటికే టికెట్ తనకంటే తనకంటూ ప్రచారం చేసుకుంటూ ప్రజలతో మమేకం అవుతున్నారు. చిన్న అకేషం జరిగినా వాటికి హాజరవుతూ అందరినీ పలకరిస్తూ ఇప్పటినుంచే తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. చివరి క్షణంలో రిజర్వేషన్లు కలిసిరాకపోతే తమ ఇంటి ఆడపడుచులను బరిలోకి దించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వస్తే తనకే టికెట్ రావాలి.. లేకుంటే తన భార్యకు ఇవ్వాలంటూ పట్టుబడుతున్నారు.

### ఎన్నికలు యమ కాస్ట్లీ..

గ్రామ పంచాయతీ ఎన్నికలు యమ కాస్ట్లీగా మారాయి. ఎన్నికలు ఆర్థిక భారంతో కూడుకున్నాయంటూ మాజీ ప్రతినిధులు చెబుతున్నారు. చిన్న గ్రామపంచాయతీలకే కనీసం రూ.15లక్షలు, రెవెన్యూ గ్రామపంచాయతీ ఎన్నికల పెట్టుబడికి రూ.20 నుంచి 25 లక్షలు, మేజర్ జీసీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సుమారు రూ.50 లక్షల వరకు ఖర్చు అవుతుందని వాపోతున్నారు. దీంతో ఇదివరకు పదవీ పూర్తి చేసిన వారు రాబోయే ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటున్నారు. కానీ గతంలో ఓడిపోయిన వారు తిరిగి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. గతంలో బరిలో నిలిచినప్పుడు పెద్ద మొత్తంలో నష్టపోయామని, ఇప్పుడు ఆ సానుభూతి కలిసి వస్తుందనీ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### తగ్గేదేలే..

స్థానిక సంస్థలకు త్వరలో నిర్వహించనున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు యువత ఆసక్తి చూపుతోంది. తాము తగ్గేదే లే.. అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ ప్రయోజనాలే కాకుండా స్థానిక అభివృద్ధి, ఇతర అనేక ప్రజా ప్రయోజనాల కోసం తాము పోటీ చేస్తున్నట్లు పలువురు యువకులు చెప్పుకొస్తున్నారు. ఇప్పుడు రాజకీయాలు పూర్తిగా ధనప్రవహంతో కూడుకొని ఉన్నాయని యువత వాపోతోంది. ఎన్నికల సమయంలో విచ్చల విడిగా డబ్బు పంపిణీ, ప్రలోభాలకు పాల్పడకుండా అధికార గణం చర్యలు తీసుకోవాలని యువత కోరుతోంది. డబ్బు ఖర్చు లేకుండా, జీరో బడ్జెట్ పాలిటిక్స్ సిస్టం తీసుకురావాలంటున్నారు. స్థానిక ఎన్నికలలో పోటీ చేసేందుకు యూత్ కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.

### యువతకు అవకాశం ఇవ్వాలి :

**- వేల్పుల సంపత్, కంటాయపాలెం**



త్వరలో నిర్వహించే స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం కల్పించాలి. ఎన్నికలు ధనప్రవాహంతో నిండు కొని ఉన్నాయి. పేదలు, సామాన్యుడు పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. పైసలు ఉన్నోడే పదవి పొందే పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికల సమయంలో అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టాలి. డబ్బు, మద్యం ప్రలోభాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలి. చదువుకున్న, సామాజిక సేవ, అంకిత భావం ఉన్న వారికే టికెట్లు ఇవ్వాలి. డబ్బు ఖర్చు లేకుండా జీరో బడ్జెట్ పాలిటిక్స్ విధానం తీసుకురావాలి. యువత కూడ ప్రలోభాలకు లొంగకుండా ప్రజా సేవ చేసే వారికే ఓటు వేయాలి.



# పారదర్శకంగా సర్వే నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి నిర్వహిస్తున్న సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. పత్తిపాక, శాయంపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులు దరఖాస్తులు, రైతు భరోసాకోసం నిర్వహిస్తున్న సర్వేను తాసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చంద్రలను అడిగి తెలుసుకున్నారు. నాలుగు పథకాలకు సంబంధించిన దరఖాస్తులను ఆమె పరిశీలించి తగు సూచనలు చేశారు.

### డైరీ ఆవిష్కరణ..

టీఎన్జీవోస్ వెటర్నరీ ఫోరం క్యాలెండర్-2025 ను టీఎన్జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ నేతృత్వంలో సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పారా వెటరినరి సిబ్బంది సమర్థవంతంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, పాడి అభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.వెంకట్ నారాయణ, సహాయ సంచాలకులు డాక్టర్ పి.శ్రీనివాస్, హనుమకొండ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, గౌరవాధ్యక్షుడు శ్యామ్, కోశాధికారి పి.రాజేష్, వెటర్నరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బింగి సురేష్, వెటర్నరీ ఫోరం జిల్లా అధ్యక్షులు గంధం లక్ష్మణ్, కార్యదర్శి వినయ్, కోశాధికారి రాకేష్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, రమేష్, శ్రీదేవి, మంజుల, రజిత తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య బ్యాంకులకు దీటుగా సేవలు

- రూ.2 వేల కోట్ల టర్నోవర్ దాటిన డీసీసీబీ
- మహాజన సభలో టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అందరి సహకారంతో డీసీసీబీ బ్యాంక్ టర్నోవర్ రూ.893 కోట్ల నుంచి రూ.2000 కోట్ల మైలురాయి దాటిందని టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు తెలిపారు. హనుమకొండలోని ఆంధ్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు అధ్యక్షతన సోమవారం మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకు సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికీ మన బ్యాంక్ తరపున కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుతున్నామన్నారు. బ్యాంకు పరిపాలన నివేదిక, ఆర్థిక సంవత్సరం 2024-25 నకు జారీ చేయబడిన ఆడిట్ సర్టిఫికెట్, బ్యాంకు జమ, ఖర్చు, లాభనష్టాలు, ఆస్తులు అప్పులను మహాజన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ బ్యాంకు తన 32 శాఖల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, చేనేత సహకార సంఘాలు, ఇతర సహకార సంఘాలలోని సభ్యులకు, బ్యాంకు ఖాతాదారులకు ఉచితంగా బ్యాంకులు సేవలు అందిస్తున్నామన్నారు. కేవలం వ్యవసాయ రుణాలే కాకుండా ఇతర వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకాల రుణ సేవలను అందిస్తున్నామన్నారు. అదేవిధంగా డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీ రేట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, బ్యాంక్ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు సంపెల్లి నర్సింగరావు, కంది శ్రీనివాస్ రెడ్డి, కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కక్కిరాల హరిప్రసాద్, చెట్టుపల్లి మురళీధర్, గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దొంగల రమేష్, నాయిని రంజిత్, మాడుగుల రమేష్, ఎర్రబెల్లి గోపాలరావు, పోలిపాక శ్రీనివాస్, కె.నరేందర్, ఎలుగం రవి రాజా, సంజీవరెడ్డి, డీజీఎం అశోక్, నాబార్డ్ డీడీ ఎం.చంద్ర శేఖర్, మార్క్ ఫెడ్ చైర్మన్ రంగా రావు, డీసీఓలు కోదండరాం, వెంకటేశ్వర రావు, రాజేందర్ రెడ్డి, వాల్య నాయక్, సర్దార్ సింగ్, నాగమణి, అగ్రికల్చర్ జేడి విజ్ఞాన్, విజయ్ భాస్కర్, సురేష్ కుమార్, ఫిషరీస్ ఏడీలు హరీష్, రాజు డీజీఎం అశోక్, నాబార్డ్ చంద్ర శేఖర్, ఏజీఏంలు కృష్ణ మోహన్, మధు, రాజు, గంప స్రవంతి, గొట్టం స్రవంతి, ఉమ్మడి జిల్లా పాక్స్ చైర్మన్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# అర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో తెలంగాణ విద్యుత్ అర్టిజన్ కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు కేటీపీపీ జేఏసీ చైర్మన్ కన్వీనర్ అల్లం ఓదెలు బీరెల్లి రాజుల ఆధ్వర్యంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ కె.ఈశ్వర్ రావు చేతుల మీదుగా విద్యుత్ అర్టిజన్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. కోర్టు పర్మినెంట్ చేసుకొమ్మని విద్యుత్ సంస్థలకు చెప్పినప్పటికి పర్మినెంట్ చెయ్యడం లేదన్నారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో లెక్కలు చూపించింది కానీ, పర్మినెంట్ చెయ్యలేదు. నేటి ప్రభుత్వం గతంలో పాదయాత్రల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, మేము అధికారంలోకి వచ్చినంక మిమ్ములను పర్మినెట్ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం కొలువుతీరి సంవత్సరం పూర్తైన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రిలే నిరాహార దీక్షలకు బీఎంఎస్, కేటీపీపీ రిజినల్ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్, వివిధ నాయకులు చిలువేరు




మల్లయ్య, కోల శ్యాం సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో బానోతు నరసింహ, థామ్సన్, జగ్గా రావు, రామనాయక్, రఘోత్తం రెడ్డి, బాలు, భీమా నాయక్, మంజు నాయక్, రవీందర్, రమేష్, శ్రీనివాస్, సమీరోద్దీన్, సంపత్ రావు, రమేష్, గోపి, సందీప్, హరికృష్ణ, తిరుపతి, పురుషోత్తం, కుమారస్వామి, హేమనాయక్ లతో పాటు కేటీపీపీలోని వందలాది మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్సైని కలిసిన గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** గట్లకానిపర్తి “ గ్రామ అభివృద్ధి కమిటీ “ సభ్యులు నూతనంగా పదవీ భాద్యతలు చేపట్టిన శాయంపేట ఎస్ఐ జక్కుల పరమేశ్వర్ ను కలిసి శాలువాతో సత్కరించారు. కమిటీ ద్వారా చేసిన సేవా కార్యక్రమాలు పింజెరువు కట్టమీద ఆర్టీసీ బస్సు రాకపోకలకు అడ్డుగా ఉన్న ముళ్ల పొదలను తొలగించడం, కీ.శే. నల్ల మహేందర్ ఇంటిమూల మలుపు వద్ద ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న మోరీని రిపేర్ చేయించిన వివరాలను ఎస్ఐకి తెలియజేశారు. అదేవిధంగా ప్రజల సహకారంతో “ గ్రామ అభివృద్ధి కమిటీ “ ద్వారా భవిష్యత్తులో చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు, గ్రంధాలయం ఏర్పాటు వంటి వివరాలు ఎస్ఐకి వివరించడం జరిగింది. దీనికి ఎస్ఐ స్పందిస్తూ గ్రామం కోసం మంచి కార్యక్రమాలు చేస్తూ, యువతకు మార్గదర్శకంగా నిలుస్తూ, గ్రామ అభివృద్ధికి చేసే స్వచ్ఛంద కార్యక్రమాలలో మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని కమిటీ సభ్యులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రంయ్యాల శ్రీధరాచార్యులకు ఉపాధ్యాయ శ్రేష్ఠ పురస్కారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ నగరం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎల్ బీ నగర్ లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలీలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యులను ఆర్వాణి సకల కళా వేదిక, గౌతమేశ్వర సాహితి కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి ప్రతిభా పురస్కార ప్రధానోత్సవంలో భాగంగా శ్రీధరాచార్యులకు ఉపాధ్యాయ శ్రేష్ఠ జాతీయ పురస్కారం అందచేసి స్వర్ణ కంకణం ధారణం చేసి సన్మానించారు. కరీంనగర్ లోని ఫిలిం చాంబర్ లో జరిగిన కార్యక్రమానికి సంస్థ నిర్వహకులు డాక్టర్ దూడపాక శ్రీధర్ సభాధ్యక్షుడిగా వ్యవహరించిన ఈ కార్య క్రమంలో ఉభయ రాష్ట్రాలలోని వివిధ రంగాల లో సేవలు అందిస్తున్న వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కవి విమర్శకులు వైరాగ్యం ప్రభాకర్ తో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న దంపతుల అరెస్టు

**వరంగల్ వాయిస్, హనుమకొండ క్రైం :** ఆర్టీసీ బస్ ప్రయాణికులే లక్ష్యంగా చోరీలకు పాల్పడతున్న భార్య భర్తలను హనుమకొండ పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుంచి సుమారు 8లక్షల 50వేల రూపాయల విలువల గల 100 గ్రాముల 5మిల్లీ గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన దంపతులు ములుగు జిల్లా తాడ్వాయి మండలం, కాటారం గ్రామం, ప్రస్తుతం హనుమకొండ కుమార్ పల్లి నివాసం వుంటున్న చెల్ల స్వప్న (27), మద్దూరి సత్యనారయణ (38) లుగా గుర్తించడం జరిగింది. ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన దంపతుల్లో భర్త అయిన సత్యనారయణ కుల వృత్తి చేసుకుని జీవిస్తుండగా, భార్య స్వప్న దివ్యాంగురాలు కావడంతో ఇంటి వద్దే ఉండేది. సత్యనారయణకు వచ్చే అదాయం జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నారు. ఇందు కోసం ఈ కీలాడీ దంపతులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీలకు పాల్పడేందుకు సిద్ధపడ్డారు. ఇందులో భాగంగా నిందితులు మొదటగా గత సంవత్సరం ఫిబ్రవరి, మార్చి నెల, డిసెంబర్ నెలలో హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న మహిళ, వృద్ధురాలి మెడలోని బంగారు పస్తేల త్రాడులను నిందితురాలు స్వప్న చోరీ చేసి తన భర్తకు అందజేసింది. ఈ దంపతులు గత నెల డిసెంబర్ నెలలో మారోమారు హనుమకొండ బస్టాండ్‌లో ఒకే రోజు బస్సు ఎక్కే క్రమంలో ఇద్దరు మహిళలల మెడల్లో, సైడు బ్యాగులో బంగారు అభరణాలను చోరీ చేశారు. చోరీ చేసిన సోత్తును నిందితులు తాము నివాసం ఉంటున్న




ఇంటిలోనే భద్రపర్చేవారు. ఈ చోరీలపై అప్రమత్తమైన హనుమకొండ పోలీసులు సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా సూచనల మేరకు హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో టెక్నాలజీని వినియోగించుకోని బస్టాండ్లలో చోరికి పాల్పడుతున్న కీలాడీ దంపతులను గుర్తించారు. ఇందులో భాగంగా చోరీ చేసిన చోరీ సోత్తును విక్రయించి సొమ్ము చేసుకోవాలని నిందితులు సోమవారం హనుమకొండ టైలర్స్ స్ట్రీట్‌లో నడిచి వెళుతున్న సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఈ దంపతులపై అనమానంగా ఆపి తనిఖీ చేయగా వారి వద్ద బంగారు నగలు గుర్తించిన పోలీసులు కీలాడీ దంపతులను అదుపులోకి తీసుకోని విచారించగా వీరు పాల్పడిన చోరీలను అంగీకరించారు. నిందితుల పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ ఇన్ స్పెక్టర్ సతీష్, అడ్మిన్ ఎస్ఐ అశోక్ కుమార్, క్రైమ్ ఎస్ఐ కిషోర్, ఎఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుళ్లు నారాయణ, రాహుఫ్, కానిస్టేబుళ్లు మహేష్, అశోక్, వీరన్న, భాస్కర్ లను ఏసీపీ అభినందించారు.

# నాణ్యమైన మందులు అందుబాటులో ఉంచాలి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మెడికల్ షాప్ యజమానులు నాణ్యమైన మందులు ప్రజలకు వినియోగదారులకు సరఫరా చేయడం వల్ల మంచి పేరు వస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్ చంద్ర రెడ్డి అన్నారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో సోమేశ్వర వెటర్నరీ మెడికల్ షాప్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలం సరళ భాస్కర్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి మాజీ సర్పంచ్ షపియో బేగం బాష్మియా కాంగ్రెస్ నాయకులలోనే శ్రవణ్ కుమార్ మినుముల వెంకట్ రెడ్డి ఎం.లింగాల జోగారెడ్డి, గంగిడి లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ నియోజవర్గ వైస్ ప్రెసిడెంట్ నీలం యువరాజ్, వెల్ది మాజీ సర్పంచ్ పెద్ద మల్లారెడ్డి, కొయ్యడ మల్లేష్, ఉప సర్పంచ్ సింగిరెడ్డి తిర్మల్ రెడ్డి, పెండ్లి మల్లారెడ్డి పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో పాల్గొని లబ్ధి పొందాలి

## ఎంపీడీవో ఎల్.భాస్కర్



**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే ప్రభుత్వ ప్రతిష్టాత్మక గ్రామసభల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని లబ్ధి పొందాలని ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ కోరారు. ఆయన సోమవారం వరంగల్ వాయిస్ తో మాట్లాడుతూ ఈనెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలను ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాలను అమలు చేస్తున్న నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపిక దరఖాస్తు దారుల జాబితాలను సర్వే రిపోర్టులను గ్రామసభల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కొత్త రేషన్ కార్డులకు గ్రామ సభలకు ఏ కారణం చేతనైన హాజరు కాని వారు మళ్లీ తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల గురించి ప్రజా పాలనలో దరఖాస్తులు చేయని వారు గ్రామసభల్లో చేసుకోవచ్చని పేర్కొన్నారు. లేదా మండల, మున్సిపాలిటీ కార్యాలయాల్లోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవచ్చునని భాస్కర్ వివరించారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన టంగుటూరి రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ సచివాలయంలో తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సాంప్రదాయ మత్యకార గంగపుత్రులు కేవలం చేపల వేటే కుల వృత్తిగా జీవనం సాగిస్తూ పేదరికంలో ఉన్న వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుటకు ఐదు లక్షల ప్రభుత్వ ఆర్థిక సహాయం అందించాలన్నారు. తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గంగపుత్ర ద్వారా మంత్రి దృష్టికి ఈ విషయం తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించారు. దీంతో తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ గంగపుత్రకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ పాలకమండలి తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 21న డయల్ యువర్ ఆర్టీసీ డీఎం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఈనెల 21న మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. తమ డిపో పరిధిలోని జమ్మికుంట, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్ పర్తి, కమలాపూర్, వరంగల్ మండలాల ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ సౌకర్యం కోసం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి తమ పరిధిలోని మండలాల ప్రజలు తాము సూచించిన సమయంలో 99592 26049కు ఫోన్ చేసి తమ విలువైన సూచనలను, సలహాలను అందించి మరింత సౌకర్యవంతమైన ప్రయాణంతో పాటు, డిపో అభివృద్ధికి సహకరించాలని డీఎం భూక్యా ధరంసింగ్ కోరారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 22వ డివిజన్ లో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు ఉత్సాహంగా గతంలో తెలుగుదేశం పార్టీ చేసిన పనులను గుర్తు చేసుకుని సభ్యత్వం తీసుకోవడం జరుగుతుంది. మహిళలైతే మాకు దీపం పథకం కింద గ్యాస్ ఇచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని గుర్తు చేస్తున్నారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని పొదుపు సంఘాలతో ఆర్థికంగా మహిళలు ముందుకు రావడానికి కారణం తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడని మహిళలు గుర్తు చేస్తున్నారు. యువకులు ఎంతో ఉత్సాహంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారు. ఐటీ రంగాన్ని హైదరాబాదు నగరంలో అభివృద్ధి చేసి తమకు ఉపాధి అవకాశాలు కల్పించారని గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు శిరబోయిన రాజు పాల్గొన్నారు.

## హెచ్ఎంపై దాడి చేసిన వారిని శిక్షించాలి



**వరంగల్ వాయిస్, ఖిలా వరంగల్ :** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రధానోపాధ్యాయుడు కంబాలపల్లి రాములుపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని కోరుతూ అన్ని ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు సోమవారం వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రంగశాయిపేటలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల మర్కజీ, హనుమకొండలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం నిరసన వ్యక్తం చేయగా, నిందితులను కఠినంగా శిక్షించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు దూపటి. కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు ఊటుకూరి అశోక్, ఉపాధ్యాయులు పి.వీరాచారీ, సీహెచ్.ప్రవీణ్ కుమార్, టి.జ్యోతి, బి.శ్రీనివాస్, ఎం.ఉషారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు యు.అశోక్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రధానోపాధ్యాయుడు రాములుపై దాడి చేయడం అమానుష చర్య అన్నారు. విద్యార్థి, ఇతరుల కాళ్లు మొక్కించడం అత్యంత హేయమైన చర్య అని, ఈ సంఘటనలో పాల్గొన్న వ్యక్తులందరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని, పాఠశాలలను కుల, మత,వర్గ రహిత కేంద్రాలుగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవీ.రామారావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కరుణ, డా.పద్మావతి, ఈ.శ్రీనివాస్, రాజిరెడ్డి, బాలు, రమాదేవి, సమ్మిరెడ్డి, పద్మ, మనోహర్, విద్యాసాగర్, రజిత, కాంతయ్య, డా.లింగమూర్తి, స్వామి, హిమబిందు, రాధిక తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

**➲ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్**



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభల ద్వారానే జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనవరి 26 నుంచి అర్హులందరికీ మరో నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, తెల్ల రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలోని వార్డులు 5, 6, 7, 8, 18, 19, 20 వార్డుల సభ కొత్త మున్సిపల్ కార్యాలయంలో, 3, 4, 15, 16, 17, 22 వార్డులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, 1 ,2 12, 13, 14 వార్డులకు సీఎస్ఐ పాఠశాలలో 9, 10, 11, 21 వార్డులకు మాదారంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తారని తెలిపారు. రేపటి నుండి నిర్వహించే గ్రామ సభలను లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కుంకుమేశ్వర్ టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు ఎక్స్ ఎంపీపీ రామ్మూర్తి చిన్నల గోనాథ్, బుచ్చు చందర్, కౌన్సిలర్స్ పంజిగిరి జయమ్మ, పసుల రమేష్, రఘుపతి గౌడ్, అనిల్, సదానందం గౌడ్, మెరుగు శ్రీశైలం, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి, పోరండ్ల వేణు, ఒంటేరు శ్రావణ్, బొమ్మ కంటి చంద్రమౌళి, గడ్డం శివ, ఎండీ బాబా, ఏకు బొబ్బిలి, బోచ్చు రవికుమార్, సుదమల్ల కిషోర్ కుమార్, జితేందర్, మంద సురేష్, మొగిలి మోటం చందు పాల్గొన్నారు.

## విమల్ సీడ్స్ వాడండి.. అధిక దిగుబడి సాధించండి..

**రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల**



**వరంగల్ వాయిస్, పరకాల :** మారుతున్న కాలానికి అనుకూలంగా మిర్చి కొత్త వంగడాలను ఎంచుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు అన్నారు. కొత్త సాంకేతికతతో తయారయ్యేటు వంటి విమల్ సీడ్స్ వారి వజ్రం 2244 అనే వంగడం పరకాలలోని మణికంఠ ట్రేడర్స్ శ్రీ రాం రవీందర్ ద్వారా విక్రయించి గోరుకొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన తనుగుల రమేష్ అనే రైతు పెట్టడం జరిగిందన్నారు. ఈ మిర్చి పంట బాగా పూత, కాత కాసిందన్నారు. ప్రస్తుతం మిర్చి పంటలో వచ్చేటువంటి తెగుళ్లను తట్టుకొని పెద్ద మొత్తంలో అధిక మిరపకాయలు పడ్డాయని, అధిక దిగుబడి సాధించవచ్చని, రైతుకు అధిక దిగుబడి వస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రైతులు నాణ్యమైన వంగడాలు వాడినట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఖాతా బాగా కాసిందని కింది నుండి పైదాకా ఒకే విధంగా బాగా కాపు కాసి చెట్టు వంగిపోయిందని తెలిపారు. చుట్టుప్రక్కల 25 గ్రామాల నుంచి వచ్చినటువంటి సుమారు 400 మంది రైతులు వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించి, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పంటలకు సంబంధించినటువంటి వివిధ వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్స్ మేనేజర్ అమ్మి రెడ్డి రాజు, విమల్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్, మణికంఠ ట్రేడర్స్ శ్రీరాం రవీందర్, విమల్ సీడ్స్ ఎండీఓలు కొడారి రాజు, నాగుర్ల విక్రమ్ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న హిమ తేజ నృత్య ప్రదర్శన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మీరా సంగీత మండలి ఆధ్వర్యంలో సామ జగన్మోహన్ రెడ్డి భవనంలో స్థానిక, స్థానికేతర కళాకారులచే గాత్ర కచేరీలు తెలంగాణ సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ ఈ కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు వివిధ రకాలైన సాంస్కృత కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాకారిణి హిమ తేజ చేసిన నృత్యం సందర్శకులను ఆకర్షించే విధంగా ఆకట్టుకున్నది. ప్రతి ఏటా జరిగే కూనూరు సుగుణ స్మారక పురస్కారం కార్యక్రమంలో నిర్వాహకులు కూనూరు శ్రీనివాస్ పలువురు కళాకారులను సన్మానించి బహుమతిగా పదివేల రూపాయలు అందజేశారు. వీరితో పాటు పోతన, చారి తదితరులు పాల్గొన్నారు.




# గుడిసెవాసులకు పట్టాలివ్వాలి

**● ఎమ్మెల్యే నాయినికి సీపీఐ నాయకుల వినతి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లాలో సీపీఐ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలందరికీ పట్టాలిచ్చి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా కాజీపేట, న్యూ శాయంపేట వివిధ డివిజన్లలోని స్థానిక సమస్యలు పరిష్కరించాలని సీపీఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇండ్ల స్థలాల పట్టాలు, నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్స్ అమలు చేయాలని, స్థానిక సమస్యలను పరిష్కరించాలని సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ సీపీఐ ఇచ్చిన వినతి పత్రంలో సమస్యలన్నీ పరిశీలించి తప్పనిసరిగా సాధ్యమంతవరకు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా సమితి కార్యదర్శి కర్రే భిక్షపతి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దేల ఎలేష్, జిల్లా నాయకులు వేల్పుల సారంగపాణి, మాలోతు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, జనవరి 20, 2025

# విశ్వసనీయతకు మారుపేరు వరంగల్ వాయిస్

## ➲ ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ వాయిస్ దినపత్రిక 2025 క్యాలెండర్ ను హనుమకొండలోని గార్డియన్ హస్పిటల్ సీఎండీ, బీజేపీ రాష్ట్ర నాయకుడు కాళి ప్రసాద్ ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం పర్వతగిరి తహసీల్దార్, పర్వతగిరి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడి చేతులమీదుగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. అలాగే, దామెర మండలంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు బిల్లా రమణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు శ్రీను, అలాగే ఒగ్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, రమేష్, కిరణ్ రాజేందర్, తదితరులు ఆవిష్కరించారు.ఆవిష్కరన అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ వరంగల్ వాయిస్ దినపత్రిక విశ్వసనీయతకు మారుపేరు అని వరంగల్ వాయిస్ అని ప్రశంసించారు.








## కేటీఆర్ సేన వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జిగా చిర్ర సుమన్ గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మెంగని మనోహర్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్, వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు చిర్ర సుమన్ గౌడ్ కు వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జిగా నియామక పత్రాన్ని అందజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్ సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని వెల్లడించారు.

## నూతన జంటను ఆశీర్వదించిన ప్రముఖులు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి కుమారుడు వివాహం సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని లూదు మాత చర్చిలో జరగా కుటుంబ సభ్యులు బంధువులు ప్రజలు స్నేహితులతో సందడి సందడి నెలకొంది. నూతన జంట గాదే సుమంత్ రెడ్డి మేరీ దంపతులను పలువురు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, చైర్మన్లు గంగిడి నరసింహారెడ్డి, సీహెచ్ రవీందర్, జి.మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ దంపతులు, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, అల్లం ప్రదీప్ రెడ్డి, మినుముల యాదవరెడ్డి, లింగాజీ, క్రాంతి కుమార్, రంగు రాజు, మండల మహిళా నాయకురాలు విజయ మేరీ, మాజీ ఎంపీటీసీ పెర్నె ఉష రవి దంపతుల మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోటకూర రమేష్ యాదవ్, మహమ్మద్ భాష్మీయా, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## 7న వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, దామెర :** ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. సోమవారం దామెర మండల కేంద్రం నుంచి నాయకులు హనుమకొండకు సకల జనుల సంఘీభావ ర్యాలీకి తరలి వెళ్లారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం లక్షల డప్పులు వేల గొంతుకలు పేరిట భారీ సాంస్కృతిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఎమ్మార్పీఎస్ నాయకులు దామెర నుంచి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల రాజ్ కుమార్, వేల్పుల శ్రీనివాస్, దామెర రవి, దామెర రమేష్, వేల్పుల శ్రీను, నక్క రాజేందర్, కొడకండ్ల శీను, దామెర సుమన్, ఈరెల్లి హరీష్, దామెర రాజు, బాబు, ప్రసాద్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆడిటోరియం నిర్మాణానికి స్థల పరిశీలన



**వరంగల్ వాయిస్ తొర్రూరు:** పట్టణ కేంద్రంలో ఆడిటోరియం నిర్మాణం కోసం స్థానిక శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి భూమిని పరిశీలించారు. ఈ ఆడిటోరియం నిర్మాణం టీయూఎఫ్ఐడీసీ నిధుల నుంచి రూ.5.25 కోట్ల వ్యయంతో చేపట్టబడనుంది. ఈ సందర్భంగా వారు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులతో కలిసి నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. ఆడిటోరియం పూర్తయిన తర్వాత పట్టణ ప్రజలకు సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర ప్రజావసరాలు తీర్చడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు స్థానిక యువత, ప్రజలకు బహుముఖ ప్రయోజనాలను అందించనుందని తెలిపారు. భవన నిర్మాణానికి సంబంధించి సూచనలు అందించారు. నిర్మాణం వేగంగా పూర్తి కావడం కోసం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజలలో హర్షాతిరేకాలను కలిగించింది. ఈ ఆడిటోరియం నిర్మాణం పూర్తవడంతో పట్టణం అభివృద్ధిలో మరొక కీలక ముందడుగు పడనుంది. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రాంచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, పట్టణ మండల అధ్యక్షులు ఎస్.సంతోష్, సోమ రాజశేఖర్, వార్డు కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ శ్యామ్ సుందర్ రెడ్డి, నాయకులు, తదితరులు, ఉన్నారు.

## ప్రజలకు అందుబాటులో తపాలా సేవలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పరకాల ఉపవిభాగం పర్యవేక్షకుడు అనంత రామ్ నాయక్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని తపాలా కేంద్రాన్ని పరకాల ఉప విభాగం పర్యవేక్షకుడు అనంత రామ్ నాయక్ ఆకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. తపాలా శాఖలో పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాణిజ్య బ్యాంకుల కంటే పోస్టాఫీస్ లో పొదుపు ఖాతాను తీసుకొని డిపాజిట్లు పెడితే అధిక వడ్డీ రేట్లు అందిస్తుందని తెలిపారు. రూ.550లతో 10 లక్షలు, రూ.750 రూపాయలతో 15 లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ అందుబాటులోకి తెచ్చిందని, వాటితో పాటు జీవిత బీమా, సుకన్య సమృద్ధి యోజన అకౌంటు, సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్స్, కిసాన్ వికాస్ పత్ర, మంత్లీ ఇన్కమ్ స్కీమ్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, వివిధ రకాల డిపాజిట్లు, మహిళలకు, వితంతులకు, వికలాంగులకు పెన్షన్లను ఇచ్చే విధానాన్ని కూడా తపాలా శాఖలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రానున్న రోజులలో రైతులకు ఎరువులను, కిసాన్ యోజన పథకం ద్వారా కూడా రైతులకు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఎస్పీఎంటీ కృష్ణ, శివకుమార్, సాంబయ్య, రాజు, ప్రవీణ్, సోమేశ్వర్, వెంకటేష్, యూసఫ్ పాష, విద్యాసాగర్, సాయి కృష్ణ, రమేష్ బాబు, రమేష్, బీపీఎంలు, ఏబీపీఎంలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ 19వ డివిజన్ లో మంత్రి కొండా దంపతుల ఆదేశాల మేరకు 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ కింద 19వ డివిజన్ లో కమ్యూనిటీ హాల్స్ సీఎంఏ నిధులతో రూ.5కోట్లతో డ్రైనేజీ, రోడ్లు, కమిటీ హాల్స్ పనులు నడుస్తున్నాయి. సోమవారం సిద్దయ్య హోటల్ ఎదురు గల్లీలో రోడ్డు పనులు ప్రారంభించారు. కార్పొరేటర్ స్వర్ణలత భాస్కర్, 19వ డివిజన్ అధ్యక్షులు దాసరి రాజేష్, కూచన రవీందర్, వేముల నాగరాజు, గుర్రపు రాకేష్, బండారి రాజు, ఐదలాపురం బ్రహ్మచారి, జంగాలపల్లి రాజు, వల్దాసు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్

**సుప్రీం కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి**

**కలకోటి మహేందర్, మాదాసి సురేష్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలు చేస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాటం న్యాయమైనదని వెంటనే సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ప్రముఖ న్యాయవాది, అసైన్ భూమి సమితి (ఏబీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్ దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న తలపెట్టిన వెయ్యి గొంతులు– లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సోమవారం హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు జరిగిన సన్నాహక ర్యాలీలో వారు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మాదిగల చిరకాల వాంఛ అని ఇందుకోసం వారు గత 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని,వర్గీకరణతోనే మాదిగ మరియు ఉప కులాలకు న్యాయం జరుగుతుందని దీనికి మాల సోదరులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్, డీబీఫ్ నాయకులు మాట్ల మురళి, మోరే ఐలయ్య, జన్ను ఆనందం, సింగారపు ప్రసాద్, గొడిశాల రాణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, టేకుమట్ల :** టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ రూపొందించిన కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ను మండలంలోని వెలిశాల, రామకృష్ణ పూర్(వి), గర్మిళ్లపల్లి గ్రామాల్లో ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు బండి లింగస్వామి, ఎంబాడి రాయమల్లు, నల్లబెల్లి విజేందర్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి సతీష్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ వివర్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్, ఎడ్ల రమేశ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొడ్డు తిరుపతి, జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, టేకుమట్ల టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి, మండల నాయకుల కొండేటి పోషాలు, నారాయణ రావు, కమ్రోద్దీన్, దాసారపు సతీష్, ఎడ్ల చేరాలు, ఎంబాడి రవి, అందె ఓదెలు, కుబ్బం రమేష్, నల్లబెల్లి మొండయ్య, కాసూరి శంకర్, దాసారపు రమేష్, దాసారపు భాస్కర్, బండి రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు నరేందర్, మహేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అర్హులకు పథకాలు అందేలా చూడాలి

**కాంగ్రెస్ నేత దుర్శెట్టి భిక్షపతి**



**వరంగల్ వాయిస్, దామెర :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చూడాలని దామెర మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్శెట్టి భిక్షపతి ఎమ్మెల్యే ఆదేశాల మేరకుమండల కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో తెల్ల రేషన్ కార్డు కావాలని ప్రజాపాలన దరఖాస్తులో కోరిన వారి లిస్టుతో అధికారులు గ్రామాల్లో ప్రతీ ఇంటికి వస్తారు. కాబట్టి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధికారులకు సహకరించాలన్నారు. లిస్టులో పేరు లేకుంటే గ్రామ సభలో అధికారులకు తెల్ల రేషన్ కార్డు కావాలని దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామంలో అర్హులందరికి తెల్లరేషన్ కార్డు, ఇందిరా ఆత్మీయ భరోసా పథకం అందేలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో జనవరి 26 నుంచి మరో నాలుగు కొత్త పథకాలు అర్హులందరికి అందేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుర్శెట్టి భిక్షపతి కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.

# మధుప్రియకు ప్రశంసాపత్రం



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ సైన్స్ ప్రాజెక్ట్ ల ప్రదర్శనలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని మధుప్రియ ఉత్తమ ప్రతిభ కనబరిచింది. పోలేపల్లి జడ్చర్ల, మహబూబ్ నగర్ లో మూడు రోజుల పాటు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్, నేషనల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ డిపార్ట్ మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్టు పోటీలలో "ఏ లిఫ్ట్ ఫర్ ప్యాడి బ్యాగ్స్ లోడింగ్ "అను ప్రాజెక్టు ప్రదర్శన చేసి ప్రశంసా పత్రం పొందింది .ఈ విద్యార్థికి పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు గైడ్ టీచరుగా వ్యవహరించారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# పెద్ద పెండ్యాల సీసీ రోడ్డుకు రూ.1.75 కోట్లు

**◆ శంకుస్థాపన చేసిన కడియం శ్రీహరి, కుడా చైర్మన్ ఇనగాల**



**వరంగల్ వాయిస్, కాజీపేట :** వరంగల్ కుడా చైర్మన్ చొరవతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం, ధర్మసాగర్ మండలంలోని పెద్ద పెండ్యాల గ్రామంలో పాత బస్ స్టాండ్ నుంచి రెడ్డిపల్లి చర్చి వయా గ్రామ పంచాయతీ వరకు సింగిల్ లైన్ రోడ్డును డబుల్ రొడ్డుగా మార్చడానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) 1.43 కిలో మీటర్ల మేర రూ. 1.75 కోట్లు మంజూరు చేసింది. ఈ సందర్భంగా సోమవారం స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యుడు కడియం శ్రీహరి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు. అనంతరం గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ ను ప్రారంబించిన కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కడియం శ్రీహరి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోడ్లను అభివృద్ధి చేయడం, సక్రమంగా నిర్వహించడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరయ్యాయని, గ్రామాల్లో 1323.86 కిలో మీటర్ల మేర కొత్త రోడ్ల నిర్మాణ పనుల కోసం రూ.1377.66 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఈ క్రమంలోనే కుడా ద్వారా రోడ్ల అభివృద్ధికి రూ.1.75 కోట్లు మంజూరు చేశామని ఈ సందర్భంగా తెలియచేశారు. ప్రజల అవసరాన్ని బట్టి మరిన్ని రోడ్లకు నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి తోట స్రవంతి, మాజీ ఎంపీటీసీ తోట నాగరాజు, సంఘం సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

# గుండ్ల సింగారంలో సీసీ రోడ్ల సర్వే



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ రెండో డివిజన్ పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలోని జీవీఎస్ఆర్ కాలనీకి సంబంధించిన సీసీ రోడ్లు, డ్రైనేజీస్ ,కరెంటు పోల్స్ గురించి పలు అభివృద్ధి పనుల కోసం సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో మాజీ కార్పొరేటర్ సింగులాల్, మాట్లాడుతూ తక్షణమే వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుతో మాట్లాడి తక్షణమే సీసీ రోడ్లు, డ్రైనేజ్, కాలువ పనులు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే సింగారం అభివృద్ధికి ఎప్పుడూ నేను ఎల్లవేళలా దోహత పడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి అజయ్, గుండ్ల సింగారం గ్రామ అధ్యక్షుడు గాద రాజయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు నమిండ్ల భాస్కర్, మాదాసి దయాకర్, పుట్ట తిరుపతి, జీవీఎస్ఆర్ కాలనీ వాసులు లింగాల జనార్ధన్, కరుణాకర్, కుక్కమూడి వంశీ, కుక్కల రాజు, మహేందర్, యాకయ్య, రాజేందర్, తిరుపతి, సురేష్, యుగంధర్, లక్ష్మయ్య, కిరణ్, రవి, రఘు, నాగరాజు, నిరంజన్, వారితో పాటు కాలనీ సభ్యులందరూ ఈ అభివృద్ధి కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# సర్వేను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ



**వరంగల్ వాయిస్ , టేకుమట్ల :** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేను టేకుమట్ల మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో సర్వే పకడ్బందీగా నిర్వహించి, లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. తప్పిదాలు జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు.ఈ నెల 21 నుంచి 24 వరకు గ్రామసభలకు ఏర్పాట్లు చేయాలన్నారు. 26 నుంచి ప్రజల అభిప్రాయాలు తీసుకోవడంతో పాటు కొత్తగా తీసుకున్న దరఖాస్తులను పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్దిదారుల తుది జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట టేకుమట్ల మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, ఆర్ఐ సంతోష్, ఏపీవో మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక




**➲ ఘనంగా గోల్డెన్ జూబ్లీ వేడుకలు**

**➲ వేదికైన హోటల్ ల్యాండ్ మార్క్**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఏవీవీ జూనియర్ కాలేజీలో చదివిన 1973–76 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఒక చోట కలిసి సందడి చేశారు. తమ బ్యాచ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలను ఆదివారం హోటల్ ల్యాండ్ మార్క్ లో 50 ఏళ్ల తర్వాత కలుసుకొని ఘనంగా నిర్వహించుకున్నారు. వీరు గతంలో 2009, 2017 సంవత్సరాలలో కూడా కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళం నిర్వహించుకున్నారు. అయితే 50 ఏళ్ల సందర్భంగా కలుసుకోవడంతో వారి ఆనందరం రెట్టింపయ్యింది. వారు తమ బాల్యంలో చేసిన అల్లరి పనులను గుర్తుచేసుకొని కేరింతలు కొట్టారు. అందరూ ఒక్కసారి చిన్నపిల్లల్లా మారి సందడి సందడిగా గడిపారు. ఈ సమ్మేళనంలో డా.పి.నర్సింహారెడ్డి (గ్యాస్ట్రో) రిటైర్డ్ ఎక్సైజ్ కమిషనర్ డా.భగవాన్ రెడ్డి, ప్రొఫెసర్ డా.బి.దిగంబర్ రావు, పెద్ద ప్రభాకర్, రాజేందర్ బాబు, ప్రవీంద్రా చారి, జగన్మోహన్ గడ్డి, టి.రమేష్ బాబు, గన్ను సంపత్, డి.కృష్ణమూర్తి, నాగమణీంద్ర శర్మ మొదలగు సుమారు 35 మంది పూర్వ విద్యార్థులు కలుసుకుని వారు చదువుకున్న రోజు ల నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఓ. విజయకుమార్ నిర్వహించారు. ఈ కారక్రమంలో గతించిన స్నేహితులకు శ్రద్ధాంజలి ఘటించారు. మళ్లీ ఏప్రిల్ 2025లో పోతన విజ్ఞాన మందిరంలో కలుసుకోవాలని నిర్ణయించుకున్నాడు.

- పరకాల పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర
- రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం..
- బీఆర్ఎస్ కు పూర్వ వైభవమే ఆయన లక్ష్యం
- నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం
- ఈ నెల 26న పదవీ విరమణ సందర్భంగా ప్రత్యేక కథనం..

నిరాడంబరత.. నిరంతర శ్రమకు ప్రతీక పరకాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ **రేగూరి విజయపాల్ రెడ్డి.** సౌమ్యుడు, మృదుస్వభావి, చాలా సింపుల్ గా కలుపుగోలుగా అందరితో ఆత్మీయతను పంచుకోవడం ఆయనలోని ప్రత్యేకత. ఏ విషయంలోను తొందరపడరు. సమయస్ఫూర్తితో మాట్లాడుతారు. ముఖ్యంగా నిదానమే ప్రధానమంటూ ముందుకు సాగే ఆయన నిగర్వి. గత రెండు దశాబ్దాలుగా రాజకీయాల్లో రాణిస్తున్న ఆయన అందరివాడు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రధాన అనుచరుడైన విజయపాల్ రెడ్డి పరకాల ప్రగతికి తోడ్పాటును అందించారు. గతంలో టీఆర్ఎస్ లో ఐక్యత సాధించి పరకాల మున్సిపాలిటీలో ఎక్కువ స్థానాల్లో కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారు. భారత రాష్ట్ర సమితికి బలమైన పునాదులు ఉన్న పరకాలలో గ్రూపు రాజకీయాలు ఉన్నా ఆ మరకలు అంటకుండా ఆయన నెట్టుకొస్తున్నారు.






# నిరంతర శ్రమకు ప్రతీక..

# రేగూరి విజయపాల్ రెడ్డి



గడ్డం కేశవమూర్తి





పార్టీ పవర్ లో ఉన్నప్పుడు ఓ లాగా, లేనప్పుడు మరోలాగా ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు రాజకీయాలు నడుపుతున్నా .. ఎవరి మాటలు పట్టించుకోకుండా తాను ఎంచుకున్న మార్గంలో నడుస్తున్నారు రేగూరి విజయపాల్ రెడ్డి. పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ గా ప్రజాప్రతినిధులు, అధికారులతో ఎలాంటి విభేదాలు లేకుండా ఐదేళ్ల పదవీ కాలాన్ని సమర్థవంతంగా పూర్తి చేసుకొని ఈనెల 26న పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ప్రత్యేక కథనం..

## రెండు దశాబ్దాలుగా..

రెండు దశాబ్దాల క్రితం రేగూరి విజయపాల్ రెడ్డి క్రియాశీలక రాజకీయాల్లో కి వచ్చారు. ఆయన తొలుత పరకాలలో విజయ్ ఎలక్ట్రికల్ షాప్ నడిపారు. కొంతకాలం శారద, విజయ్ లాడ్జ్ నిర్వహణ, వైన్ షాప్ బాధ్యతలు చూశారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఆర్థికంగా స్థిరపడ్డ తర్వాత తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లో ప్రవేశించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రోత్సాహంతో అన్నింట్లో నిలదొక్కుకున్నారు. బీఆర్ఎస్ కు పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు ఆ పార్టీలో ఐక్యతను సాధించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీని ఎలా ఎదుర్కోవాలి? 2014, 2018 నాటి పరిస్థితిని తిరిగి పరకాల నియోజకవర్గంలో ఎలా తీసుకురావాలి? అన్న అంశంపైనే దృష్టిని కేంద్రీకరించి పార్టీలో ఐక్యత, సంఘటితం కోసం నిర్విరామ కృషి చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి సహకారంతో పార్టీ శ్రేణులను అన్ని విధాల ఎన్నికలకు సిద్ధం చేశారు.

## నిదానమే ప్రదానం..

రాజకీయ పరంగా వివాదాలకు దూరంగా ఉండే విజయపాల్ రెడ్డి ఇతర నాయకుల లాగా ఉరుకులు పరుగులు తీయరు. కానీ, ఒక లక్ష్యంతో పని చేస్తూ మదిలో అనుకున్నది సాధిస్తారు. పరకాల పట్టణ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ మున్సి పాలిటీని ప్రగతి పథం వైపు నడిపించారు. రోడ్ల విస్తరణ, డ్రైనేజీ, నీటిఎద్దడి నివారణ, మౌలిక వసతుల కల్పనకు నిరంతరం పాటుపడ్డారు. ప్రజల అభీష్టానికి, అవసరాలకు అనుగుణంగా పనిచేశారు. పేద, గొప్ప తేడా లేకుండా అందరితో స్నేహ సంబంధాలు కలిగిన ఆయన ప్రజా సమస్యల సాధనకు కృషి చేస్తున్నారు. నిదానమే ప్రదానమంటూ ముందుకు సాగుతున్నారు. ప్రజా సేవే తన కర్తవ్యంగా భావిస్తూ ప్రత్యేకతను చాటుకున్నారు. పరకాల పట్టణ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసి, ప్రజాభిమానాన్ని చూరగొన్న రేగూరి విజయపాల్ రెడ్డి నిరంతరం ప్రజానీకానికి చేతనందిస్తున్నారు.

## బాల్యం, విద్యాభ్యాసం..

పరకాల పట్టణం మల్లారెడ్డిపల్లె వీధిలో 1967 మే 5న రేగూరి రంగమ్మ, వెంకట్ రెడ్డి దంపతులకు విజయ పాల్ రెడ్డి జన్మించారు. ఒక అక్క, ఓ చెల్లెలు ఉన్నారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన వీరి నాన్న గతంలో సంజయ్ విచార్ మంచ్ పార్టీ నుంచి పరకాల సమితి ప్రెసిడెంట్ గా పోటీ చేసి ఓడిపోయారు. 1994 మే 20న ములుగు జిల్లా పాల్సావ్ పల్లెకు చెందిన కరుణను విజయపాల్ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. కుమారుడు విలోక్ రెడ్డి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తుండగా, కూతురు ప్రజ్ఞ అమెరికాలో ఉన్నారు. పరకాలలోని శిశుమందిర్, యూపీఎస్, సీఎస్ఐ స్కూళ్లలో ఆయన చదువుకున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఆ తర్వాత డిగ్రీని డిస్కంటిన్యు చేశారు. తరువాత విజయ్ వైన్స్, శారద, విజయ్ లాడ్జ్ నిర్వహణ బాధ్యతలు చూశారు. 1989 నుంచి 2003 వరకు విజయ్ ఎలక్ట్రికల్స్ షాపును నడిపారు.

## రాజకీయ ప్రస్థానం..

దివంగత సీఎం ఎన్టీ రామారావు స్ఫూర్తితో, సాంబారి సమ్మారావు, లింగంపల్లి జైపాల్ రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ రంగ ప్రవేశం చేశారు. పరకాల పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం సేవలందించారు. బొజ్జపల్లి రాజయ్య, పోతరాజు సారయ్య, చల్లా ధర్మారెడ్డి శాసనసభ్యులుగా ఎన్నిక కావడంలో ఆయన కీలకంగా పనిచేశారు. మాదారం సింగిల్ విండో డైరెక్టర్ గా, ఎంపీటీసీగా, పరకాల మున్సిపాలిటీ కౌన్సిలర్ గా గెలుపొందారు. 2020 జనవరి 27న అప్పటి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో పరకాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2014లో విజయపాల్ రెడ్డి అప్పటి ఎమ్మెల్యే ధర్మారెడ్డితో కలిసి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పార్టీ లైన్ లోనే ఉంటూ, అందరిని సమన్వయ పరుచుకుంటూ ముందుకెళ్తున్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారు. పరకాల పట్టణ ప్రగతిలో తన మార్కును చూపిన విజయపాల్ రెడ్డి ఈనెల 26 రిపబ్లిక్ డే పర్వదిన సందర్భంగా పదవీ విరమణ చేస్తున్నారు.






# దివ్యాంగులతో 'కడియం' వివాహ వార్షికోత్సవం

**మల్లికాంబ మనోవికాస కేంద్రానికి రూ.లక్ష ఆర్థిక సాయం**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ, బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులతో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి – వినయ రాణి దంపతులు సోమవారం వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులు నా కుటుంబ సభ్యులన్నారు. వారి మధ్య వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అండగా నిలిచారు. కడియం ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ప్రతి పండగ, పుట్టిన రోజు, పెళ్లి రోజు వేడుకలను దివ్యాంగుల సమక్షంలో జరుపుకోవడమే తనకు ఎంతో ఇష్టమన్నారు. కడియం ఫౌండేషన్ ద్వారా మా కుటుంబ సభ్యులందరూ మల్లికాంబ మనోవికాస కేంద్రానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కడియం శ్రీహరిని అభినందించారు. చిన్నారులందరూ భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే కడియం దంపతులు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనో వికాస కేంద్రం ఫౌండర్ రామలీల, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు.. వేల గొంతులు.. ఓరుగల్లులో సన్నాహక ర్యాలీ

- పాల్గొన్న మంద కృష్ణ మాదిగ
- వేయి స్తంభాల గుడిలో ప్రత్యేక పూజలు
- పెద్ద ఎత్తున తరలివచ్చిన మాదిగలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో లక్ష డప్పులు..వేల గొంతులు పేరిట నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమానికి అనుగుణంగా సోమవారం హనుమకొండలో డప్పు వాయిద్యాలు, కళాకారులతో కలిసి సకల జనులతో సన్నాహక ర్యాలీ నిర్వహించారు. హనుమకొండలోని వేయి స్తంభాల గుడి నుంచి ప్రారంభమైన ర్యాలీ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని అంబేద్కర్ సెంటర్ వరకు సాగింది. మాదిగలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా వేయి స్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంద కృష్ణ మాదిగతో పాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్, కొండేటి శ్రీధర్, గాయకులు మిట్టపల్లి సురేందర్, ఏపూరి సోమన్న, వరంగల్ శ్రీను, ఏబీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు మాట్ల మురళి, మొరే ఐలయ్య, జన్ను ఆనందం, సింగారపు ప్రసాద్, గొడిశాల రాణి, ఆలయ ప్రధాన పూజారి గంగు ఉపేందర్ శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ర్యాలీ ఉత్సాహ భరితంగా సాగింది. డప్పు చప్పుళ్లతో హనుమకొండ ప్రాంతం మారుమోగింది. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా మాదిగలు చేస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాటం న్యాయమైనదప్పటికీ ప్రభుత్వాలు ముందుకు రాకపోవడంపై పెద్ద ఎత్తున నిరసించారు. వర్గీకరణతోనే మాదిగ మరియు ఉప కులాలకు న్యాయం జరుగుతుందని దీనికి మాల సోదరులు కూడా సహకరించాలని వారి కోరారు. సుమారు రెండు గంటల పాటు సాగిన ర్యాలీలో ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు చుట్టు పక్కల జిల్లాలకు చెందిన వారు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల వేయడంతో కార్యక్రమం ముగిసింది.

# జిల్లా కోర్ట్ అడిషనల్ పీపీగా పస్తం రవికిరణ్



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ ఫస్ట్ అడిషనల్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పస్తం రవికిరణ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నర్సంపేట అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్న రవికిరణ్, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆదేశాల మేరకు అదనపు బాధ్యతలను చేపట్టారు. రవికిరణ్ నియామకంపై న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు, స్థానిక రంగసాయిపేట 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, జాతీయ అవార్డు గ్రహీత మండల నరసింహరాములు, మిమిక్రీలో నంది పురస్కార్ అవార్డు గ్రహీత రాగి దామోదర్, పూర్వ మిత్ర సంఘం అధ్యక్షులు చందా మనోహర్, రేకులపల్లి దామోదర్, కొటం రమేష్, బూర సంతోష్, బత్తిని వీరభద్రయ్య, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, కొండోజు నాగరాజా చారి, కేదాశి రాజేష్, దామరకొండ బక్కి, రంజిత్, మునుకుంట్ల చంద్రమౌళి, మిత్రులు పలువురు అభినందనలు తెలియజేశారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- అందుకు ప్రత్యేక ప్రణాళికల అమలు
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

**వరంగల్ వాయిస్, ములుగు :** రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ను సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్ సంపత్ రావులతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ మహిళా క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంలో భాగంగా కార్పొరేట్ కంపెనీల సహాయంతో ఎనిమిది గ్రామాలను దత్తత తీసుకొని రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జగదీష్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ లాల్, డీపీఓ దేవరాజ్, ఏపీడీ బాలస్వామి, కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లాసంగా.. ఉత్సాహంగా

- ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు
- ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వారంతా బాల్య స్నేహితులు..25 సంవత్సరాల తర్వాత వారు చదువుకున్న బడిలోనే కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాటి గుర్తులను నెమరువేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఇందుకు శివనగర్ రాజారాంతోటలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల వేదికైంది. 1999–2000 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ హోదాల్లో ఉద్యోగాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న వారంతా ఒక్కటై ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సామల సుధాకర్, ప్రిన్సిపాల్ సామల స్వరూప మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించి ఇంతటి వారిని చేసిన గురువులను పూల మాలలు, శాలువాలతో సత్కరించి షీల్డులు, మొక్కలను బహూకరించారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ ఆట, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉల్లాసంగా గడిపారు. చాలా సంవత్సరాల తర్వాత ఇలా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటుకు కృషి చేసిన మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com